భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోని శివభక్తులు బుధవారం మహా శివరాత్రి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలు ఆలయాల వద్ద భక్తులకు పులిహోర, మజ్జిక ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆలయాలు శివనామ స్మరణతో మార్మోగాయి. – సాక్షి నెట్‌వర్క్


అడవిదేవులపల్లి : బౌద్ధమ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


పెద్దవూర : తెప్పలమడుగులో ఎమ్మెల్యేను సత్కరిస్తున్న గ్రామస్తులు


మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే


మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో బారులుదీరిన భక్తులు


దేవరకొండ : శేరిపల్లిలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే


మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో..


వేములపల్లి : ఆమనగల్లు గ్రామంలోని ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దంపతులు


తిరుమలగిరి(నాగార్జునసాగర్) : బడుగు శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి


దేవరకొండ : శివలింగానికి అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే


తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మల్లప్పాయ శివాలయంలో..


పెద్దవూర : బట్టుగూడెంలో వేడుకలో పాల్గొన్న భక్తులు


డిండి : శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కొండమల్లేపల్లిలో శివుడికి అభిషేకం చేస్తున్న భక్తులు


హాలియాలోని శ్రీపార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కొండమల్లేపల్లి : పూజల్లో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్, టీపీసీసీ సభ్యుడు వేణుధర్‌రెడ్డి


పెద్దవూర : బట్టుగూడెం ఇష్టకామేశ్వర స్వామి దేవాలయంలో శివుడికి అభిషేకం చేస్తున్న మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ లింగారెడ్డి


పెద్దవూర : తెప్పమడుగులో పట్టువస్త్రాలు తీసుకువస్తున్న భక్తులు


మిర్యాలగూడ టౌన్ : శ్రీసాయిదత్తాశ్రమం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ గ్రేటర్ సభ్యులు

క్లుప్తంగా

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యుత్ ప్రభ


చింతపల్లిలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ

పెద్దవూర : మండలంలోని చింతపల్లిలో గల శ్రీశ్రీశ్రీ దున్న ఇద్దాస్ ఆరాధన ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చింతపల్లి గ్రామస్తులు చందాలు వేసుకుని రూ.2లక్షలతో ట్యూబ్ లైట్లు, విద్యుత్ బల్బులతో 30అడుగుల ఎత్తులో ప్రభను ఏర్పాటు చేయడంతో సమీప గ్రామాల ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

భీమానాయక్‌కు ఘన నివాళి


భీమానాయక్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : పట్టణంలో బంజారా సేవా సంఘం నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు రమావత్ భీమానాయక్ 8వ వర్ధంతిని బుధవారం ఆ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని భీమానాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో గిరిజనులను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు భీమానాయక్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఎంఏ సిరాజ్‌ఖాన్, అలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్, బిక్కునాయక్, లక్ష్మానాయక్, కిన్నెర హరికృష్ణ, పాపానాయక్, లక్పతినాయక్, చందర్‌నాయక్, గోపాల్‌సింగ్, తదితరులున్నారు.

ఓటమి గెలుపునకు నాంది కావాలి


విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

పెద్దవూర : జీవితంలో ఓటమి అనేది గెలుపునకు నాంది కావాలని, ఓడినంత మాత్రాన నిరుత్సాహ పడకుండా విజయం కోసం పాటు పడాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో దున్న ఇద్దాస్ ఆరాధనోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు మంగళవారం రాత్రి బహుమతులను అందించి మాట్లాడారు. ప్రథమ బహుమతిని ఆలగడప జట్టు రూ.25వేలు, ద్వితీయ బహుమతిని తుంగతుర్తి జట్టు రూ.20వేలు, తృతీయ బహుమతిని బసిరెడ్డిపల్లి, నాలుగవ బహుమతిని కొండమల్లేపల్లి, ఐదవ బహుమతిని వెల్మగూడెం జట్టు గెల్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌టీఓ జటావత్ రాంకుమార్, వికారాబాద్ సీఐ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతిసంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ జటావత్ జ్యోతికృష్ణ, షేక్ అబ్బాస్, జంగయ్య, రంజిత్‌రెడ్డి, పీడీలు కూతాటి మురళీ, లెనిన్ బాబు, గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక వడ్డీ ఆశచూపి మోసం

గుర్రంపోడు: అధిక వడ్డీ ఆశచూపి గుర్రంపోడు మండల కేంద్రంలో కిరాణా వ్యాపారి ఐపీ పెట్టిన ఉదంతంలో బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. అప్పు ఇచ్చి కాగితాలు రాసుకున్న వారికి మాత్రమే ఐపీ నోటీసులు పంపగా.. అతడి వద్ద చిట్టీలు వేసిన వారు, అప్పు కాగితాలు రాయించుకోని వారు తమ సంగతేమిటని ప్రశ్నిస్తున్నారు. కిరాణం దుకాణం నిర్వహిస్తున్న మడిగె యజమాని వద్దనే రూ.11.50లక్షలు అప్పు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎంతో నమ్మకంతో ఉండడంతో అప్పులు ఇస్తే తమను మోసం చేశాడని బాధితులు వాపోతున్నారు.

మత సామరస్యానికి ప్రతీక హజ్రత్ అబ్బాస్ దర్గా

చింతపల్లి : మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబ్బాస్ దర్గా అని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పీకే మల్లెపల్లిలో గల సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయనను ముస్లిం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


హజ్రత్ అబాస్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న రవీంద్రకుమార్

మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా జానకి


బొడ్డుపల్లి జానకి

కట్టంగూర్: మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా కట్టంగూర్‌కు చెందిన బొడ్డపల్లి జానకిని నియమిస్తూ బుధవారం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జానకి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా మహాయజ్ఞం


యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

నాంపల్లి: మండల కేంద్రంలోని శ్రీ ఉమా నాగలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మహాయజ్ఞం నిర్వహించారు. రాత్రి 8గంటలకు శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పూల వెంకటయ్య, చైర్మన్ పెద్దిరెడ్డి అనంతరెడ్డి, వైస్ చైర్మన్ వీరమళ్ల నాగరాజు, పానగంటి వెంకటయ్య, తిరుమణి శేఖర్, పూల యాదయ్య, మోహన్‌రెడ్డి, ఉప్పల సత్యనారాయణ, ప్రైస్ యాదయ్య, ఈశ్వరయ్య, చక్రి, సింగరపు గిరి, రామచంద్రం, సంపూర్ణచారి, పరందాములు, మురళి పాల్గొన్నారు.

మైసమ్మ సన్నిధిలో బుల్లితెర నటుల పూజలు


నిరూపన్ దంపతులను సన్మానిస్తున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు

కేతేపల్లి: మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామంలో 65 నంబర్ జాతీయ రహదారి వెంట గల బంగారు మైసమ్మ ఆలయంలో బుల్లితెర నటులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా హైదరాబాద్ నుంచి ఖమ్మంకు వెళ్తున్న మూవీ ఆర్టిస్టు, బిగ్‌బాస్‌షో కంటెస్టు మానస, కార్తీకదీపం టీవీ సీరియల్ హీరో నిరూపన్ (డాక్టర్ బాబు), అతని సతీమణి మంజుల మార్గమధ్యలో గల బంగారు మైసమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఎన్‌డీసీఎంస్ చైర్మన్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి వారికి స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు డి.నాగేశ్వరావు, అల్లి అంజన్‌కుమార్, సందీప్‌రెడ్డి, గుర్రం సైదిరెడ్డి పాల్గొన్నారు.

దాతల సేవలు అభినందనీయం


పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం శ్రీ ఇష్ట కామేశ్వరస్వామి, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి సమేత అయ్యప్పస్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల చుట్టూ సీసీ నిర్మాణాలు చేపట్టిన దాతల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన ఆర్ ఆర్ కన్‌స్ట్రక్షన్ చైర్మన్ నక్కల రామాంజిరెడ్డి తన తాత అమ్మమ్మల జ్ఞాపకార్థం దేవాలయాల సముదాయంలో రూ.15లక్షలకు పైగా వ్యయంతో సీసీని నిర్మించారు. బుధవారం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పనులను ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ టి.చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కత్తి మహాలక్ష్మీముత్యాల్‌రెడ్డి, పబ్బు యాదగిరి, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, దేశ్‌కుమార్, నక్కల నాగిరెడ్డి, కిలారి మురళీ, కాంతయ్య, వెంకటయ్య, నక్కల విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని బాధితుల ధర్నా


ధర్నా చేస్తున్న బాధితులు

నల్లగొండ: తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండలోని మునుగోడు రోడ్డులో బొబ్బిలి దామోదర్‌రెడ్డి వెంచర్‌లో ప్లాట్లు కొన్న కొనుగోలుదారులు బుధవారం నల్లగొండలోని ప్రకాశం బజార్‌లో ప్లాట్లు అమ్మిన వ్యక్తి షాపు వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2001లో మునుగోడు రోడ్డులో బొబ్బిలి దామోదర్‌రెడ్డి అనే వ్యక్తి వెంచర్ చేయగా దాదాపు 80 మంది వరకు ప్లాట్లు కొన్నామన్నారు. అందులో బొబ్బిలి సుదర్శన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డితో పాటు మరికొంత మంది కలిసి రిజిస్ట్రేషన్లు చేశాని తెలిపారు. అయితే 2018లో ఆ వెంచర్ అంతా బ్రహ్మంగారి దేవాలయానికి సంబంధించిందని భూమిగా దేవాదాయ శాఖ వారు బోర్డు పెట్టారన్నారు. దీంతో ఆ ప్లాట్లు కొన్న బాధితులు దామోదర్‌రెడ్డిని సంప్రదించగా కోర్టులో కేసు వేశారు. త్వరలో పరిష్కారం అవుతుందని చెబుతూ వస్తున్నాడని బాధితులు పేర్కొన్నారు. మాకు ఆ ప్లాట్లు వద్దు వేరే చోట ప్లాట్లు ఇవ్వాలని, లేదంటే మా డబ్బులు మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వచ్చి రెండు మూడు రోజుల్లో యజమానులను పిలిపించి మాట్లాడతామని హామీ ఇవ్వడంతో బాధితులు ధర్నా విరమించి వెళ్లిపోయారు. ఈ విషయమై వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డిని వివరణ కోరగా ఇప్పటికే బొబ్బిలి దామోదర్‌రెడ్డి వెంచర్‌పై కోర్టులో కేసు నడుస్తుందని తెలిపారు.

సాగునీటిని విడుదల చేయాలి

మునగాల : మునగాల మండలంలోని నాన్ ఆయకట్టు గ్రామాలైన వెంకట్రాంపురం, నేలమర్రి, తాడువాయి, ఈదులవాగుతండా గ్రామాలలో ప్రస్తుతం సాగుచేసిన వరిపంట నీరు అందక ఎండుతుందని, తక్షణమే సాగునీటిని విడుదల చేసి పంటను కాపాడాలని ఎమ్మెల్యే పద్మావతి సంబంధిత శాఖ అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. బుధవారం ఆకుపాముల గ్రామంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకలలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే పద్మావతి రాగా మునగాల మండలానికి చెందిన నాయకులు కీత రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి, ఆయా గ్రామాలకు చెందిన రైతులు విషయాన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఫోన్‌లో అధికారులకు సమస్యను వివరించి సాగునీటిని విడుదల చేయాలని కోరారు.

ఘనంగా రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కనగల్: మండల కేంద్రంలోని శ్రీబండి రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దీంట్లో భాగంగా బుధవారం ఆలయ వంశపారంపర్య అర్చకుడు శంకర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం 7గంటలకు ఎదుర్కోలు అనంతరం శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం జరగనుంది. 28న అగ్నిగుండాలు, మార్చి 1వ తేదీన స్వామి రథసేవ, అనంతరం గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

లిఫ్ట్ రైతుల సమస్యలు పరిష్కరించాలి


వేములపల్లిలోని ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

వేములపల్లి : నాగార్జునసాగర్ ఎడమకాల్వపై ఉన్న లిఫ్ట్ పథకాలను ప్రభుత్వమే నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరించాలని లిఫ్ట్ రైతుల సంఘం అధ్యక్షుడు పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లిఫ్ట్ పథకాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. సాగర్ ఎడమకాల్వపై 7, 8 సంవత్సరాల క్రితం లిఫ్ట్ పథకాల ఆధునీకరణ సమయంలో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయకుండా పైప్‌లైన్లు, యంత్రాలకు సంబంధించిన పనులను మాత్రమే పూర్తి చేశారని, మిగతా కాల్వ పూడికలు, తూములు, షట్టర్లు, రహదారుల మరమ్మతులు చేపట్టకుండా వదిలివేయడంతో నీరు చివరి ఆయకట్టు వెళ్లకపోవడంతో బీడు భూములుగా మారిపోయాయన్నారు. ఇప్పటికైనా సాగర్ ఎడమకాల్వపై లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన ఎస్టిమేట్స్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపకపోతే రైతులతో కలిసి ఈఈ, ఎస్ఐ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట పాదూరి గోవర్ధని, వినోద్, చిరుమల్ల భిక్షం, రేనయ్య, పిచ్చిరెడ్డి, నాగయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది


త్రిపురారంలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది

దేవరకొండ : నేడు జరగనున్న వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి దేవరకొండ డివిజన్‌లో బుధవారం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. డివిజన్ పరిధిలో గల తొమ్మిది మండలాల్లో 9పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. డివిజన్ వ్యాప్తంగా 556మంది ఓటర్లు ఉండగా అందుకు తగ్గట్టుగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను బందోబస్తు నడుమ జిల్లా కేంద్రానికి తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో పోలీస్ సిబ్బంది కాకుండా పీఓ, ఓపీఓలతో కలిపి నలుగురు విధుల్లో ఉండనుండగా మొత్తం 36మంది ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. దేవరకొండలో ఎంపీడీఓ కార్యాలయం, నేరేడుగొమ్ములో మోడల్ పాఠశాల, కొండమల్లేపల్లి, చింతపల్లి, చందంపేట, పీఏపల్లి, గుడిపల్లి, డిండి, గుర్రంపోడ్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. కాగా పోలింగ్ కేంద్రాలకు బుధవారం పోలింగ్ సిబ్బంది బందోబస్తు నడుమ పోలింగ్ సామగ్రితో చేరుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉండనుంది.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

త్రిపురారం : టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిడమనూరు, త్రిపురారం మండల కేంద్రాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అధికారులు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. త్రిపురారం మండలంలోని 186వ పోలింగ్ బూత్‌లో 77 మంది, నిడమనూరు మండలంలోని 185వ పోలింగ్ బూత్‌లో 49 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీల, నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్య, త్రిపురారం ఎస్ఐ వై.ప్రసాద్, నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు, ఆర్ఐ సైదులు ఎన్నికల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

ఎన్నికలకు పోలింగ్ కేంద్రం ఏర్పాటు

కొండమల్లేపల్లి : నేడు జరగనున్న వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 193వ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ తెలిపారు. గురువారం ఈ పోలింగ్‌లో 84మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాన్ని బుధవారం తహసీల్దార్ సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయన వెంట పోలింగ్ పీఓగా సంపత్, ఏపీఓగా ఫరీద్, ఓపీఓగా వీరేష్, ఆర్ఐ శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను బుధవారం ఎన్నికల సెక్టోరియల్ ఆఫీసర్ హరిబాబు, పీఓ అప్పారావు, ఏపీఓ పురుషోత్తంలు పరిశీలించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్‌కు సంబంధించిన సామగ్రి కేంద్రానికి చేరుకుంది. ఈ పోలింగ్ కేంద్రంలో 8 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారి వెంట అడవిదేవులపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్యాం, సిబ్బంది తదితరులున్నారు.

అన్ని ఏర్పాట్లు చేశాం



దేవరకొండ డివిజన్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. డివిజన్ పరిధిలో మొత్తం 9పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశాం. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకున్నాం. ఓటర్లు అందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.

– రమణారెడ్డి, ఆర్డీఓ